


# నవభూమి

## జిల్లా అనుబంధం

06 మార్చి ,2025 గురువారం పేజిలు:9

www.epaper.navabhoomi.in


# చర్ల పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

- ఏజెన్సీ యువత ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు
- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్





**కొత్తగూడెం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువత ప్రతిభను వెలికి తీసేందుకు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నుండి మూడు రోజుల పాటు మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. చర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ప్రారంభమైన ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 49 గ్రామాల జట్లు నమోదు చేసుకున్నారు. ఇందులో జిల్లాకు సరిహద్దులో ఉన్న చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలలో క్రీడాకారులను ఆహ్వానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. యువత చాలా మంది రకరకాల కారణాలతో చదువును మధ్యలోనే ఆపేసి పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నారని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చి ప్రత్యేక గుర్తింపు సాధించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, గెలుపోటములు సహజమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి ఇటీవల మహిళల క్రికెట్లో తనదైన శైలిలో ప్రతిభను కనబరిచి టీమ్ ఇండియా వరల్డ్ కప్ సాధించేలా కృషి చేసిన గొంగిడి త్రిష ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత వారి ప్రతిభను చాటుకునేందుకుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని. విద్య, వైద్యం రవాణా వంటి సౌకర్యాలను కల్పించేందుకు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం జిల్లా పోలీసు శాఖ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అనంతరం భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఈ పాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,పోలీసు వారు చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తూ వారి భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధిలో టీఎన్జీవోలు భాగస్వామ్యం కావాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** జిల్లా అభివృద్ధి ప్రజల ఆకాంక్ష అయితే సమగ్ర అ భివృద్ధి మీ బాధ్యత అని టీఎన్జీవోస్ నాయకులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆ సంఘ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలను, గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పరుచుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, జిల్లా సమ్మిళితాభివృద్ధిని కొనసాగించేలా విస్తృత పరిధిలో ఒక సమీకృత విధానాన్ని రూపొందించుకోవాలని, జిల్లా అభ్యున్నతికి సలహాలు సూచనలు ఇవ్వాలని టీఎన్జీవోస్ నాయకులను కోరారు. ప్రధానంగా రైతులకు సాంకేతికతను అవలంబించడంపై మెరుగైన అవగాహన కల్పించడానికి విజ్ఞాన ప్రదర్శనలను నిర్వహించాలని, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టడానికి, విస్తరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ అన్నారు. టీఎన్జీవో సంఘం తరఫున వ్యవసాయ రంగం బలోపేతం కోసం అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, కార్యదర్శి సాయి భార్గవ్ చైతన్య, వంశీకృష్ణ, జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా లక్ష్మీదేవిపల్లిలోని నలంద జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్‌లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కలెక్టరేట్‌లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం
- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 05:** కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదో వర్ధంతి సభను విజయవంతం చేయండి



**గుండాల మార్చి 5 నవభూమి:** ప్రతిఘటన పోరాట రథసారథి సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా కొనసాగి అమృతం పొందిన రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదో వర్ధంతి సభను ఈ నెల 11వ తేదీన ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్టు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ముక్తి సత్యం కోరం సీతారాములు తెలిపారు. బుధవారం గుండాల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రవన్న సారథ్యంలో విప్లవజ బలోపేతంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించాలని రెవెన్యూ అమృతం పొంది 9 సంవత్సరాలు అయిందని, రవన్న వర్ధంతి సభలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసం కృష్ణ, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, అశోక్, ఈసం మంగయ్య, బానోతు లాలు తదితరులు పాల్గొన్నారు

## రాజుల దేవరపాడులో ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్



**ఏర్రుపాలెం,నవభూమి,మార్చి 5 :** మండల పరిధిలోని రాజుల దేవర పాడులో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంజూరైన ఇడ్లకు గురువారం గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్ ఎంపీడీవో బి సురేందర్ ల ఆధ్వర్యంలో మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన రాజులదేవర పాడు గ్రామంలో ముగ్గురు లబ్ధిదారుల ఇళ్లకు అధికారులు,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మార్కింగ్ ఇచ్చినట్లు తెలిపారు. పెరుగు శ్రీలత,పొదిల వెంకట్రావమ్మ, లక్కిరెడ్డి కృష్ణవేణిల ఇళ్లకు మార్కింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ ఏఈ ఉమామహేశ్వరరావు,గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి,దుద్దుకూరి తిరుపతిరావు,లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఐలూరి చిన్న పుల్లారెడ్డి,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళకు గుండెపోటు, అత్యవసరంగా ల్యాండ్ అయిన విమానం శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో ఘటన

**రాజేంద్రనగర్ నవభూమి ఫిబ్రవరి 5-** మహిళ గుండెపోటు రావడంతో విమానాన్ని దించి వేసిన సంఘటన శంషాబాద్ ఎయిర్పోర్టో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం విమానంలో మహిళకు గుండెపోటు రావడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. దోహా నుంచి బంగ్లాదేశ్ వెళ్తున్న విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఆమెను వెంటనే విమానాశ్రయంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మహిళ మృతిచెందారని తెలిపారు

# దండి భాస్కర్ జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు

■ **రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 5:** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల వరంగల్ క్రాస్ రోడ్డులో కామ్రేడ్ దండి భాస్కర్ జ్ఞాపకార్థంగా.. అక్కడి మదీన టెంట్ హౌస్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ కూల్ క్యాన్లతో చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన దండి భాస్కర్ చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వేసవికాలం సమీపిస్తున్నందున స్వచ్ఛంద సంస్థలతోపాటు సమాజ స్పృహ కలిగిన ప్రతి ఒక్కరూ చలివేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన సిపిఐ నాయకుడు, మదీన టెంట్ హౌస్ యజమాని షేక్ జానీ ని ప్రత్యేకంగా అభినందించారు.




ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, నాయకులు దండి రంగారావు, వెన్నం భాస్కర్, వెంపటి రాము, రజబెల్లి, లగిశెట్టి రమేష్, బూరెల రాము, ఇమ్మటి వినయ్, వంశీ, పేరాల ఆనంద్, వడ్లకుండ వీరబాబు, శేఖర్, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు పానమాకుల కృపాకర్, చింతల ఉదయ్, శ్రీరంగం సాయి, షేక్ సోహెల్, వెన్నం విషిధర్ తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం

**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 5 :** మండల కేంద్రం ఎర్రుపాలెంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ22 కోట్ల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందనిఅన్నారు. దీంతో మండలంలోఅత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని చిన్నపిల్లల వ్యాధులకు వైద్యులు, ఎముకల సమస్యలు ,మహిళల ఆరోగ్య సమస్యలకు నిపుణులైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మండల ప్రజల దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ఖమ్మం, విజయవాడకు వెళ్లా ల్సిన అవసరం లేకుండ,



స్థానికంగా మెరుగైన వైద్య సేవలు లభించనున్నాయని అన్నారు. భట్టి విక్రమార్క కృషి ఫలితంగా ఉచితవైద్యం, ఆధునిక భవనం, ఆసుపత్రిలోనే భోజన-వసతి సదుపాయాలు అందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర సింహారావు, దేవరకొండ శిరీష, అనుమోలు కృష్ణారావు, పంబి సాంబశివ రావు, కడియం శ్రీనివాసరావు, బాబురావు, మల్లెల లక్ష్మణ రావు, షేక్ ఇస్మాయిల్, రాజీవ్ గాంధీ, పసుపులేటి వెంకట నారాయణ, కంచర్ల వెంకట నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ,రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా క్రైస్తవుల ఉపవాస దీక్షలు ప్రారంభం

**ఆళ్లపల్లి మార్చి 5 నవభూమి:** గుడ్ ఫ్రైడే వరకు 40 రోజుల శ్రమల దినాలు కఠినమైనది. విచారణ గురువు ఫాదర్ యాకోబు, పాస్టర్ ఏసుపాదం మండల పరిధిలోని, ఆర్సిఎం, సిఎస్ఐ చర్చిలలోని బుధవారం బస్వ, శ్రమల, పవిత్ర విభూది బుధవారం గడియలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని, పునీతులు పౌల్ పేతురు ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ గుజ్జర్లపూడి జయమణి ఏసుపాదంలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు క్రైస్తవులకు తపస్సు కాలం, ఉపవాస దీక్షలు విభూది బుధవారం ప్రారంభమై, ఏప్రిల్ 18 వరకు 40 రోజుల లెంట్ డేస్ ఆచరణ విశిష్టత గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ వరకు, ఈ లోక వ్యామోహాలను త్యజించి, హృదయాలను మనసులను దేవునికి అర్పించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా 40 రోజుల కఠిన ఉపవాస దీక్షలు, పుణ్యకార్యాలు, దానధర్మాలు, పాప పరిహారం చేసుకుని, దేవుని నుండి క్షమాపణ పొందుకోవడానికి 40 రోజుల ఉపవాస కాలాన్ని దేవునికి దగ్గరగాను గడపాలని సూచించారు. ఏసుక్రీస్తు చీకటి శక్తులను, మానవ శక్తులను సైతం ప్రార్థన శక్తితో ఎదురు కొన్నారని, ప్రతి క్రైస్తవుడు తనలో ఉన్న అహంభావాన్ని స్వార్థాన్ని గర్వాన్ని అసూయ, పగ, ద్వేషం వదిలి సౌమ్యులుగా



సేవకులుగా సహాయపరులుగా తోటి మానవులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినట్లు కరుణామయుని క్రీస్తు ప్రభువు బోధనలు సర్వమానవాళికి శిరోధార్యంగా దోహత పడుతుందని, ప్రభువు అనుభవించిన శ్రమలను గుర్తించుకొని, భక్తి భావంతో మెలగడానికి తపస్సు కాలం సంపూర్ణ పరివర్తనకు నిదర్శనంగా మిగిలిందన్నారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రతి మానవుడికి రక్షణ కవచంగా నిలిచి, మానవులందరి పాప బారాన్ని శిలువ ద్వారా తన మీద వేసుకొని, గొప్ప రక్షణ కవచంగా నిలిచారన్నారు. గుడ్ ఫ్రైడే రోజున శిలువపై మరణించి, మూడో రోజున సజీవుడిగా లేచిన ఈస్టర్ పర్వదినము రోజున మృత్యుంజయుడు క్రీస్తు ప్రభువు సాతాను, సిలువ, మరణంపై గెలిచి స్వేచ్ఛను ప్రసాదించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశులు నాగేశ్వరరావు, అంతోని, రాములు, ఇవాంజెలిస్ట్ మల్లిపెద్ది ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, సెక్రెటరీ కన్నయ్య, ట్రెజరర్ నిట్ట వెంకన్న, జోసెఫ్, చిరంజీవి, కరకపల్లి చంటి సుధాకర్, దాసు, బాబు, సునీత, మమత, పరమ సులోచన, సుగుణ, మంగ, లలిత, జయమ్మ, యేసుమని, తదితరులు పాల్గొన్నారు.

## మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

### క్వింటా మిర్చికి రూ.30 వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలి

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో దామోదర్ రావుకి వినతి పత్రం



**భద్రాచలం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పిలుపు మేరకు మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి దామోదర్ రావు కి వినతి పత్రం అందజేశారు. మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి ఆదారిత రైతాంగం ఎక్కువగా ఉందని ఆరుగాలం కష్టపడి వరదల కారణంగా నష్టపోయి మిరప పంటను దిగుబడి చేస్తే ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదని మిర్చికి క్వింటాకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, కొండవీటి తమాషాయ్య, కావూరి సీతామహాలక్ష్మి, పితాని భానుప్రసాద్, మురలా డానియల్ ప్రదీప్, ఇమంది నాగేశ్వరరావు, కొలిపాక శివ ప్రియాంక, రాణి, తదితరులు పాల్గొన్నారు

## ములకలపల్లిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు




**ములకలపల్లి మార్చి 5 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు. పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు నడుము పరీక్ష నిర్వహించడం జరిగింది. మండల వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి విద్యార్థులు అన్ని గ్రూపులకు కలిసి 218 మంది గాను 208 మంది హాజరయ్యారని, గురువారం నేడు రెండవ సంవత్సర విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరుగుతోందని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

## విజయ దుర్గా ధ్వజ స్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న గొట్టెముక్కల వేంకటేశ్వర రావు

**కూకట్‌పల్లి, మార్చి 05, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజక వర్గం బాలానగర్ డివిజన్ చెరబండ రాజు కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సంకష్ట హర గణపతి సహిత విజయ దుర్గా ధ్వజ స్తంబ ప్రతిష్టాపన మహొూత్సవం

# మిత అతివాదాలకు వ్యతిరేకంగా పోరు సలిపిన రవన్న

- తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయండి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పోస్టర్ ఆవిష్కరణ



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 5 :** వామపక్ష రాజకీయాల్లో అతివాద, మితవాద ధోరణులకు వ్యతిరేకంగా పోరు సల్పిన అమరజీవి రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభ ఈనెల9న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తుందని సిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకుల తెలిపారు. బుధవారం వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంటా శ్రీను, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఆమర్లపూడి శరత్ మాట్లాడుతూ నిబద్ధతతో కూడిన నీతివంతమైన వామపక్ష రాజకీయాలను ముందుకు నడిపారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విప్లవద్యమ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆ తర్వాత న్యూ డెమోక్రసీ పార్టీకి దాదాపుగా రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడన్నారు. కేంద్ర కమిటీ నాయకుడుగా ఉన్నాడన్నారు. ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దకాలం పునాదులు వేశాడన్నారు. ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొంటూ తీవ్ర మైన ఒత్తిడిలో ఉద్యమాన్ని కొనసాగించాడన్నారు. ఆనాడు పార్టీ తనకప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళ రక్షణకు వాటిని నిలబెట్టుటకు శత్రు దాడులను ఎదుర్కొనే దళాలను నిర్మించి ఉద్యమాన్ని నిలబెట్టడానికి జీవితాన్ని త్యాగం చేసాడన్నారు. మైదాన ప్రాంతంలో ఉద్యమ అండదండ లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని గ్రహించాడున్నారు. అందుకు అనుగుణంగా మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రమైన కృషి చేశాడన్నారు. 1969లో డిగ్రీ చదువుతూ మధ్యలో వదిలేసి ఎస్ఎఫ్ లో కామ్రేడ్ బస్సులు వెంకటేశ్వరావు నాయకత్వంలో పనిచేస్తూ 1970 -72 మధ్యకాలంలో రహస్య జీవితంలోకి వెళ్లిపోయాడన్నారు. 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడిపారన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా అమరులయ్యారన్నారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డీవీకే, వివి ల నాయకత్వంలో అతివాద అవకాశవాద పందాకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగిందన్నారు. ప్రజాపంథా కోసం విప్లవ ఉద్యమాన్ని సరైన దశలో నడిపేందుకు అవసరమైన వ్యూహం ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందన్నారు. ఈ అంతర్గత పోరాటంలో రావన్న దృఢంగా నిలబడ్డారన్నారు. ఖమ్మంలో జరిగే 9వ వర్ధంతి సందర్భంగా ఫాసిజం వర్గ వైరుధ్యాలు అనే అంశంపై విద్య పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు రమేష్ పట్నాయక్ , మను స్మృతి-మార్కెట్ సంస్కృతి అనే అంశం మీద సీనియర్ సంపాదకులు ప్రముఖ రచయిత కేస్ సతీష్ చంద్ర , రవన్న జీవితం సైదాంతిక కృషి సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచంద్ర బోధిస్తారని వారు తెలిపారు. వర్ధంతి సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి తాటి రాజు, నాయకులు బొజ్జ విశ్వనాథం, చెన్నారావు, కొత్తపల్లి పున్నయ్య, పాలకొల్లు సత్యం, వెంకటేశ్వరరావు, పాలకొల్లు విశ్వనాథం, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రచ్ సెంటర్‌ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్‌లో ఏసి ఏర్పాటు
- పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు
- కలెక్టరేట్‌లోని క్రచ్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, మార్చి 05:** క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు. క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్స్పరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు. పిల్లలు క్రచ్ సెంటర్ లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లెప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణీ, అధికారులు, తదితరులు ఉన్నారు.











# దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే ఆదినారాయణ విస్తృత పర్యటన






**దమ్మపేట మార్చి 5 నవభూమి:** దమ్మపేట మండలం లో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం ముందుగా గండుగులపల్లి ఏకలవ్యపాఠశాల పార్కలగండి ఆశ్రమపాఠశాలను సందర్శించి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో పదవ తరగతి చివరిపరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు మనోధైర్యం కల్పించి ప్రత్యేక సలహాలు సూచనలు చేశారు. పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసి స్టాక్ నిల్వలు తదితర విషయాలను ఆసుపత్రి సిబ్బంది ద్వారా తెలుసుకొని వైద్యులకు తగు సూచనలు ఇచ్చారు. అనంతరం లంకాలపల్లి గ్రామంలో పొట్టా కృష్ణయ్య-వీరమ్మ దంపతుల కుమార్తె దుర్గాభవాని వివాహ వేడుకలలో పాల్గొని పెళ్లికుమార్తెను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. చిల్లగుంపు గ్రామంలో ఉప్పల వెంకట శ్రీనివాసరావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు.

# పంటల అధిక దిగుబడులకు విత్తనాలే కీలకం



**గార్ల, నవభూమి, మార్చి 5:** వరి పంట అధిక దిగుబడులు సాధించడానికి రైతులు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం తో పాటు యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ మహబూబాబాద్ జిల్లా సహాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్ రైతులకు సూచించారు. గార్ల మండలం గోపాలపురం శివారు లో జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా సాగు చేస్తున్న వరి పంట పొలాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసే ప్రతి పంటకు రసాయనిక ఎరువులను సిఫారసులు, సూచనల మేరకే వినియోగించాలని, పంట పొలంలో కలుపును గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని రైతులను కోరారు. రైతు శ్రేయస్సును కాంక్షించి ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఆహార భద్రత పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా కృషి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- దివ్యాంగులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి
- ప్రతి మండల కార్యాలయంలో దివ్యాంగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల నుంచి సంపూర్ణ లబ్ధి చేకూర్చాలి
- యు.డి.ఐ.డి. పొందే విధానంపై దివ్యాంగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 05:** జిల్లాలో దివ్యాంగులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా కృషి చేస్తున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (యుడీఐడీ) పొందే విధానంపై దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులందరికి హక్కులు కల్పించే చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను పూర్తి స్థాయిలో తెలుసుకొని చర్చ పెట్టుకోవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో దివ్యాంగులకు రిజర్వేషన్ లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉపాధి శాఖ సమన్వయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎంప్లాయి మెంట్ ఎక్స్ చెంజ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ చెంజ్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలలో దివ్యాంగులకు అనువైన ఉపాధి లభించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన నూతనంగా నియమించబడే డేటాఎంట్రీ ఆపరేటర్ లలో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదమైన జీవనం గడిపే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. దివ్యాంగులను ఎగతాళి చేసిన, చిన్న చూపు చూసిన, దాడులు చేసినా చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతా రని, వెంటనే సంబంధిత మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండల తహసిల్దార్ కార్యాల యంలో దివ్యాం గుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగుల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో దివ్యాంగుల సమన్వయ కమిటీని పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా దివ్యాంగులకు ఉన్న వాట్సాప్ గ్రూపు లలో ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ప్రతి నెలా దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కార పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే స్త్రీ టీ షాపు లలో దివ్యాంగ మహిళలకు 50 శాతం కేటాయించాలని నిర్ణయించామని అన్నారు. అక్టోబర్ 31, 2023 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపి యూ.డి.ఐ.డి కార్డులను సిద్ధం చేశామని, వీటిని త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు. 1 నవంబర్, 2023 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు నూతనంగా జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను పంపి వారికి కూడా యూ.డి.ఐ.డీ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఫోన్ నెంబర్, అడ్రస్ సరిగా నమోదు చేయాలని, యూ.డి.ఐ.డి. కార్డులు నేరుగా స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికి చేరుతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరెట్ చేస్తామని అన్నారు. యూ.డి.ఐ.డి. పోర్టల్ లో కొత్త వ్యాధులను కూడా చేర్చడం జరిగిందని అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత మన ఫోన్ కు మెడికల్ క్యాంపు సమాచారం మెసెజ్ ద్వారా అందుతుందని, ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు నేరుగా ఫోన్ చేసి ఏ ఏ పత్రాలు తీసుకొని రావాలోసమాచారం అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు. మెడికల్ క్యాంపులో వైకల్యం నిర్ధారించిన తర్వాత సదరు వివరాలను వైద్యులచే ధృవీకరించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లలో కొన్నింటిలో వైద్యుల సంతకాలు మిస్ కావడం వల్ల దివ్యాంగులు ఇబ్బందులు గురవుతున్నారని తెలుపగా, వాటికి కూడా యూ.డి.ఐ.డి. కార్డు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం తప్పనిసరిగా ర్యాంప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. సదరం సర్టిఫికెట్లలో ఉన్న తప్పుల సవరణకు అవకాశం మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వైకల్య నిర్ధారణ అంశంలో పరికరాలను ఉపయోగించి సరైన సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజెబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి. జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఇఓ సోమశేఖర శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.












## బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు



**అన్నపురెడ్డిపల్లి మార్చి 5 నవభూమి:** ఎర్రగుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు లక్ష్మణ్ రావు ఇటీవలే చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి ఆరోగ్య సూచనలు చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, అప్పారావు, గాదె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 11న ఖమ్మంలో రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభ



**టేకులపల్లి మార్చి 5 నవభూమి ప్రతినిధి:** న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ ( రవన్న) 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం టేకులపల్లిలో న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఎట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, భూక్య హర్జ్య మాట్లాడుతూ రవన్న భారతదేశంలో విప్లవాల ప్రభంజనం వీచిన కాలంలో, దేశంలో నక్సల్బరీ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యామ్నాయ పోరాట పంథాను నిర్మాణాన్ని ఎజెండాగా ముందుకు తీసుకువెళ్లడంలో కీలక భూమిక పోషించి, పోరాటాల్లో విద్యార్థులను, యువకులకు అగ్ర భాగాన నిలిపారు. చారుమజుందార్ రాజకీయాలతో ప్రభావితమై తన డిగ్రీ మూడవ సంవత్సరం చదువుని వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడన్నారు. అప్పటి నుండి 2016 మార్చి 9న తను తుది శ్వాస వదిలే వరకు 47 సంవత్సరాలు కఠిన రహస్య జీవితాన్ని కొనసాగించాడని వారు అన్నారు.మార్చి 11న ఖమ్మం పట్టణంలో జరిగే రవన్న 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడేమమోక్రసి మండల నాయకులు ఎట్టి నరసింహారావు, భూక్య నర్సింగ్, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, పూనెం సమ్మయ్య, మేకల వినోద్, బోడ మంచా, మంగీలాల్, కిర్య, బాలు, శంకర్, రామస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీధి నాటకాలు చరిత్రను గుర్తుచేస్తాయి

### ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

**పరిగి, మార్చి 5 (నవభూమి)-** వీధి నాటకాలు చరిత్రను గుర్తుచేస్తాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా, దోమ మండలం బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో భక్త సిరియాల వీధీ నాటకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని నాటకంలో పాత్రధారులు,కళాకారులను సన్మానించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో దోమ మండల్ యూత్ జనరల్ సెక్రెటరీ సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బిమ్లా,రవి నాయక్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాగశాలలో హోమాలు

# ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 5:** జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వకుళామాత స్టేడియం ప్రారంభోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన యాగశాల వద్ద గురువారం ప్రత్యేక హోమములు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు దాత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతుల ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన వేద పండితులు జానూతల త్రివేది శర్మ బ్రహ్మత్వంలో అర్చకులు ఘనంగా నిర్వ హించారు.ప్రాతకాలమందు యాగమండ పంలో ఆవాహన చేసినటువంటి వాస్తు పురుష క్షేత్రపాలక యోగిని సర్వతో భద్ర మండల అలివేలుమంగా పద్మావతి సమేత స్వామి ఉత్సవమూర్తులకు ప్రాత కాల అర్చనలు వైభవ పేతంగా జరిపారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తు లకు స్నాపన కార్యక్రమం మాధ్యాన్నిక కాల అర్చనలు నిర్వహించారు. నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ తదనంతరం మాధ్యర్నిగ కాల అర్చనలు మంత్రపుష్పము నిర్వహించారు. సాయం కాలమందుఆవాహిక దేవతలకు సాయం కాల అర్చన,విశేషించి జలాధివాస కార్య క్రమము,జలాధివాస హోమములు మంత్ర పుష్పం,తీర్థప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అర్చకులు పురాణం రవి రాఘవశర్మ, చిలుకూరి దశరథశర్మ,నోరి గోపాలకృష్ణమూర్తి,ఇంద్రగంటి రామకృష్ణ, కాశ వోజ్జుల రాము,జమలాపురం ఆలయ వేద పండితులు రామదాసి విజయకృష్ణ, వెంపటి సాయి అభిలాష్,గ్రామస్తులు పాల్గొన్నారు.









## రాష్ట్రపతి భవన్‌లో గిరిజన మహిళా ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు

### ■ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** గిరిజన మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ద్వారా తయారు చేసే వివిధ రకాల సబ్బులు షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు కరక్కాయ పౌడర్ తేనె, న్యూట్రి మిక్స్ ఉత్పత్తులు గిరిజనులకు సంబంధించిన ప్రొడక్ట్స్ ప్రాచుర్యంలోకి తేవడానికి న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు రాష్ట్రపతి భవన్ లో గిరిజన మహిళల ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసిన సమాచారం అందిన వెంటనే ఆయన మాట్లాడుతూ ఇండియా సాంస్కృతిక వైవిధ్యం సౌత్ ఆఫ్ ఇండియా నేపథ్యంలో భాగంగా మినిస్టర్ ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ మోటా సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఆదివాసి గిరిజన మహిళల వివిధ రకాల ఉత్పత్తులు వాటి వలన కలుగు ప్రయోజనాలు, ఇతర రాష్ట్రాల ప్రతినిధులకు మరియు ప్రజలకు తెలియజేసి ప్రాచుర్యంలోకి తేవడం కొరకు ఐటీడీఏ భద్రాచలం నుండి మూడు ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించిన సిబ్బందిని వారు తయారు చేస్తున్న ఉత్పత్తులతో పాటు పంపించడం జరిగిందని అన్నారు. ఈనెల ఆరవ తేదీ నుండి 9వ తేదీ వరకు గిరిజన మహిళలు తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులు అమ్మకాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రోగ్రాంలో మన రాష్ట్రం నుండే కాక ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రం నుండి వచ్చిన వివిధ రకాల యూనిట్ మహిళలు స్టాల్స్ ఏర్పాటు చేసుకొని వారి యొక్క ఉత్పత్తులను అమ్మకాలు జరుపుకుంటున్నారని అన్నారు. మన ఐటీడీఏ శ్రీ లక్ష్మి గణపతి జాయింట్ లయాబిలిటీ గ్రూప్, భద్రాద్రి శ్రీరామ జె ఎల్ జి గ్రూప్, దమ్మక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్ ఎం ఎస్ ఎం ఈ యూనిట్ మహిళలను పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, రమాదేవి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణపురం చర్చిలో జిల్లాస్థాయి టాప్ సమావేశం



**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 5:** మండల పరిధిలోని సత్యనారాయణపురం సిఎస్ యు చర్చి నందు మంగళవారం రాత్రి ఖమ్మం జిల్లా స్థాయి సిఎస్ యు సంఘ టాప్ సమావేశం సంఘస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొని వారికి స్వాగతం పలికారు. సి ఎస్ యు జిల్లా అధ్యక్షులు టీజేఏ ఫ్రాంక్లిస్ సంఘస్థులు సంఘాన్ని అభివృద్ధి చేసే విధానంపై విపులంగా వివరించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు గురించి తెలిపారు. సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమం కూడా సంఘస్తులకు ఉపయోగపడే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క సంఘస్తుడు నీతి నియమాలతో ఉండాలని సూచించారు. ఈ టాప్ సమావేశం ఏర్పాటుకు సహకరించిన సత్యనారాయణపురం సంఘస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ యు సంఘ ఉపాధ్యక్షులు టి ఆక్స కృష్ణ కుమారి, రేవ కె పాల్ నరసింహారావు, కార్యదర్శి ఎంఎస్ సుధాకర్, సి ఎస్ యు కార్యాలయ సిబ్బంది, సేవకులు,70 మంది పాస్టర్లు,సత్యనారాయణ పురం చర్చి పాస్టర్ పి బర్మా బాస్,బండ్ల దేవ ప్రసాద్,బండ్ల ఆత్మప్రసాద్,శీలం వర ప్రసాద్,యేసు రత్నం,బాల్ రెడ్డి,మోదుగు వెంకటేశ్వరరావు,మోషే,జమలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో ఒకని మృతి

## మరో వ్యక్తికి తీవ్ర గాయాలు





**మణుగూరు మార్చి 5 నవభూమి ప్రతినిధి:** ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన అశ్వాపురం మండల పరిధిలోని మల్లెమడుగు గ్రామ శివారులోని మల్లన్న గుడి సమీపంలో జరిగింది. అశ్వపురం తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మల్లమడుగు గ్రామానికి చెందిన సున్నం బాలరాజు ట్రాక్టర్ డ్రైవర్ విధులు నిర్వహిస్తున్న సమయంలో మంగళవారం రాత్రి ట్రాక్టర్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొనగా సంఘటన స్థలంలోని డ్రైవర్ మృతి చెందాడని, మరో వ్యక్తి బండ్ల ముత్తయ్యకు తీవ్ర గాయాలు అయినట్టు తెలిపారు. మృతునికి భార్య, కొడుకు ఉన్నారు. మృతిని భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# హార్వెస్టర్ మిషన్‌ను ప్రారంభించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 5( నవభూమి):** రాయపర్తి మండలం విద్యానగర్ తండా గ్రామంలో తాజా మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్ కు సంబదించిన నూతన హార్వెస్టర్ మిషన్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



# నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య మృతి

■ నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**కొత్తగూడెం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** సిపిఐ,ఏఐటీయూసీ అనుబంధ భావన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య (55) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులు, సంక్షేమంకోసం మొండయ్య యెనలేని కృషి చేశారని, అయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో పాల్గొన్న నాయకులు గుంటి రాజయ్య, లాల్ మియా, చాతిరి రమణయ్య, పితాని జయ ప్రకాష్, బైరి శ్యామ్ నారాయణ, ఎరుకొండ రమేష్,అనుమాల రాజు, అనుమాల రవి, సంకినేని నర్సింహా, అల్లిక వీరయ్య, దాసారపు శివ, రావూరి వెంకట్రావు, సూరం రాము, చెక్క కోటేశ్వరరావు, గుంటీ మల్లయ్య, పాలకుర్తి సుబ్బారావు, తాటిపర్తి ఆనందరావు, బొద్దుల ఉమా శంకర్, కొరదాల వెంకట్రావు, మాదాసు చంటి, రహీమ్ (రామ్ ) మీడిదొడ్డి చిరంజీవి, బియ్యాని లక్ష్మి నారాయణ, ముత్యాల చందర్, దాసరి శ్రీను, దాసరి సత్యం, గోపాల్, బాబురావు, కొప్పర్తి దాసు, చంద్రగిరి శ్రీనివాసరావు, తదితరులు వున్నారు.

# అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 7,8,9,10 మెగా హెల్త్ క్యాంప్

■ 6 రకాల విలువైన వైద్య రూ.1499కే

■ ఉచిత ఓపి మందులపై 10 శాతం డిస్కౌంట్

■ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బాబురావు




**కొత్తగూడెం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశంతో అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ ప్రముఖ పల్మొనోలోజిస్ట్ డాక్టర్ బాబురావు మెడికల్ హెల్త్ క్యాంప్ ను ఈనెల 7,8,9,10 తేదీల్లో ఏర్పాటు చేశారు. రూ.6500 విలువగల అనేక రకాల వైద్య పరీక్షలు కేవలం రూ.1499 కే చేస్తున్నారు. ఇందులో ఉచిత కన్సల్టేషన్, జనరల్ చెకప్, షుగర్, థైరాయిడ్, లివర్, కిడ్నీ, న్యూట్రిషన్, సంబంధించిన అనేక రకాల ఖరీదైన హార్మోన్స్ మొదలైన వైద్య పరీక్షలు అత్యంత తక్కువ ధరల్లో చేయనున్నారు. ఈ వైద్య పరీక్షల శాంపిల్స్ ను 7,8 తేదీల్లో ఉ 8 నుండి సా 5 గంటల వరకు సేకరిస్తారు. రిపోర్ట్స్ 9,10 తేదీల్లో ఉచితంగా ఓపి చూడనున్నారు. మందులపై 10 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తున్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా ఇంతకు ముందు గిరిజన గూడాల్లో మెడికల్ క్యాంపులు, ఉచిత మందులు, నిత్యవసరాలు సైతం అందించారని ఇప్పుడు మెడికల్ మెగా హెల్త్ క్యాంపు అమృత హాస్పిటల్ లో నిర్వహించనున్నరని ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బాబురావు కోరారు.

## 9న ఖమ్మంలో జరిగే

# రవన్న 9వ వర్ధంతి సభను విజయవంతం చేయండి

■ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు



**పాల్వంచ మార్చి 5 నవభూమి ప్రతినిధి:** ఈనెల 9న ఖమ్మంలో జరిగే రవన్న 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్, జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ లు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టియుసిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి తొమ్మిదోవ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్ర బోస్(రవన్న) తొమ్మిదోవ వర్ధంతి సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. మితవాద, అతి వాదాలకు వ్యతిరేకంగా పోరు నడిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభను, రవన్న మెమోరియల్ ట్రస్ట్ మరియు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలో కార్మికులు కర్షకులు రైతులు, కూలీలు, యువకులు, విద్యార్థులు, ప్రజా స్వామిక వాదులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శిగా, అనంతరం న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా, దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా పనిచేశాడని వారు తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉండి ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పాటు నాయకత్వం వహించి, తీవ్ర కృషి ని కొనసాగించాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోనేల రమేష్, పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షుడు వేలుపుల రమేష్, పాల్వంచ మండల నాయకులు కుంజా భాస్కర్, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర సిఐ శ్రీనివాస్‌కు వినతి పత్రం

■ కీసర సీఐని కలిసిన వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు,మాజీ వార్డు సభ్యులు

**కీసర,మార్చి5,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో పెరుగుతున్న దోపిడీ కేసులను ఎత్తిచూపుతూ బుధవారం నాగారం మున్సిపల్ జెఎసి అధ్యక్షుడు జయకుమార్, ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ సాయినాథ్ గౌడ్‌లు కలసి కీసర పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐ శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ నాగారం మున్సిపల్ పట్టణంలో ఎస్ హెచ్ ఓ రాత్రి గస్తీని పెంచుతామని హామీ ఇవ్వడంతో పాటు వివిధ కాలనీల్లో చేయాల్సినవి, చేయకూడనివి, ఎలా అప్రమత్తంగా ఉండాలి, దోపిడీ ఘటనలను అరికట్టేందుకు పోలీసులకు స్థానికులు ఎలా సహకరించాలనే అంశాలపై అవగాహన కల్పించేందుకు అంగీకరించారు. నాగారం పరిరక్షణలో భాగంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చిన నాగారం జెఎసి నాయకులను అభినందిస్తూ ప్రశంసించారు

## డిమాండ్ బట్టి నర్సరీలో మొక్కల పెంపకం: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

### బోనకల్ మండలం గార్లపాడులో పర్యటించిన అదనపు కలెక్టర్

**బోనకల్, నవభూమి, మార్చి 5 :**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ బుధవారం బోనకల్ మండలం గార్లపాడులో పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ విషయమై లబ్దిదారులతో మాట్లాడారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని సందర్శించి డిమాండ్ కు అనుగుణంగా మొక్కలను పెంపకం ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ మొక్కలు ఎండిపోకుండా సరైన పాళ్లలో నీటిని అందించాలని అధికారులను కోరారు.







## గణితప్రధానోపాధ్యాయుని పదవీ విరమణ

**చిన్నాంబావి మార్చ్ 05 నవభూమి ప్రతినిధి-** చిన్నబావి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలగొండలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేసిన భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఇటీవల ప్రధానోపాధ్యాయుడు క్యాడర్ లో పదవీ విరమణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయ బృందం, గ్రామ రైతు కమిటీ, ముఖ్య అతిథులు, పాఠశాల తాజా, మాజీ చైర్మన్లు మరియు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్నంబావి మరియు విపనగండ్ల మండలాల విద్యాధికారులు హాజరై ప్రసంగించారు. ప్రజా చైతన్యం మరియు ప్రపంచ మేధాశక్తి గణిత బోధన ద్వారానే సాధ్యమవుతుందని పలికారు. ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. అందరిలో సౌమ్యుడిగా, ఉత్తముడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి నరసింహారెడ్డి అని ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ పాఠశాలకు మీరు చేసిన సేవలు మరువలేనివని, విద్యార్థుల పట్ల మీరు చూపిన ప్రేమ వెల కట్టలేనిదని కొనియాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. తన పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని సన్మానించిన ప్రతి ఒక్కరికీ నరసింహా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ తో పాటు ఉపాధ్యాయ బృందం కరుణాకర్ రెడ్డి, జ్యోతి, శ్రీదేవి, సుజాత, రాము, వెంకటయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు, ఉపాధ్యాయ బృందం లలితాదేవి, కవిత, శ్రీలత,, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతో సర్కారు ఆటలాడుతోంది

- మహిళా దినోత్సవం రోజు మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలి
- మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి




**కొత్తగూడెం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని,మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందలమెక్కిందని, మహిళా దినోత్సవం నాడు మహిళలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలతో కలిసి మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంతో పాటు 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం వంటి హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్




చేశారు.మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారని, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10,000 పోస్టు కార్డులను సోనియా గాంధీ కి పంపించనున్నారని, ఇదే రీతిలో భద్రాద్రి కొత్తగూడెంలోని మహిళా లోకాన్ని ఏకం చేసి సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపిస్తామని హెచ్చరించారు.18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారని, వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని, ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, సరేందర్, ఖాజాభక్ష్, షరీఫ్, లావుడ్యా సత్యనారాయణ, జి.శ్రీనివాస్, షమ్మీ, మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్, మద్దెల సుధీర్, మధు, సురేందర్, శ్రీను రాజారాణి, భారతి, రాజమ్మ, రాణి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో వ్యవసాయరంగం

- స్వామినాథన్ సిఫార్సులు అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు డిమాండ్



**ఏన్కూరు, నవభూమి, మార్చి 5:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు ఆరోపించారు. బుధవారం ఏనుకూరు లో తేప్పల సత్యం అధ్యక్షతన జరిగిన ఏన్కూర్ మండల రైతు సంఘం మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయటానికి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీదనష్టాలు జరిగే ప్రమాదం ఉంది ప్రభుత్వాలు గమనించి సోమనాథన్ సిఫారసులు తక్షణమే అమలు చేసి రైతాంగాన్ని వ్యవసారంగాన్ని కాపాడాలని




అన్నారు.వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని వారు తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడ లేదని పేర్కొన్నారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా చేస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాగు నీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభలో తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటిరమేష్,కొండపర్తి గోవిందరావు,వైరా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎర్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అమరనేని వీరభద్రం, జిల్లా రైతు సంఘం కోశాధికారి కూచిపూడి రవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏన్కూరు మండలం రైతు సంఘం అధ్యక్షులుగా భానోతు లఘుపతి, ప్రధాన కార్యదర్శిగా నల్లపాటి నరసింహారావుతో పాటు 17 మంది కార్యవర్గ వర్గ సభ్యులను మహాసభలో ఎన్నుకున్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

- డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల

**రామగిరి మార్చి 05 నవభూమి:** నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జి.యం. కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏరియాలోని వివిధ గనులు విభాగాధిపతులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు దిశానిర్దేశం చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి (మట్టి వెలికితీత), బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ఎప్పటికప్పుడు కార్యాచరణ సిద్ధం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రత తో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, విభాగాధిపతులు రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, జనార్దన రెడ్డి, ఐలయ్య, ఉదయ్ హరిజన్, షబ్బీరుద్దీన్, ఇతర పాల్గొన్నారు

## మార్చి నెలాఖరులోగా పీఏం శ్రీ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతిపాదించిన పనులు పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

**పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**






**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 05:** మార్చి నెలాఖరు లోపు పిఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి నాలుగు లక్షల 65 వేల 783 రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రతిపాదించిన మేరకు మార్చి నెలాఖరు లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాకు వచ్చిన నిధులను సమర్ధవంతంగా వినియోగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఎం శ్రీ క్రింద వచ్చిన నిధులు వినియోగిస్తూ పిల్లలకు సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో వినియోగించిన నిధులకు సంబంధించి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. మనకు అందిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తేనే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పనులు పూర్తిచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేసిన ప్రతి పనికి ఎంబి రికార్డులను తయారుచేసి బిల్లుల చెల్లింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఇఓ సోమశేఖర శర్మ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, జి.సి.డి.ఓ. తులసి, ఎం.ఈ.ఓలు, ఈ.ఈలు, పి.ఎం. శ్రీ పాఠశాలల హెచ్.ఎం.లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మట్టెలు అందజేత

**చేగుంట మార్చి 6 నవభూమి-** చేగుంట మండల కేంద్రానికి చెందిన చాకలి యాదగిరి మనెమ్మ ల కూతురు వివాహానికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ పూస్తే మెట్ట లు అందించడం జరిగిందిలిలిలి. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేగుంట మండలంలో ఎంతోమందికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆపదలో ఉన్న వారికి ఆపన్నాస్తంగా అందిస్తూ నారు తెలిపారు ఈ కార్యక్రమంలో సంద్రుగు రాజు, సాయికుమార్ ,శ్రీమాన్, తదితరులు పాల్గొన్నారు



## పాల్వంచ త్రివేణి కిడ్స్ పాఠశాలలో ఉత్సాహంగా ఫన్ ఫెస్ట్ వేడుకలు

- **పాల్గొన్న ఖమ్మం పట్టణ ప్రముఖ వైద్యులు షిల్వారి సదన్ సిద్ధార్థ్**







**పాల్వంచ మార్చి 5 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ ఆధ్వర్యంలో కిడ్స్ ఇంచార్జ్ కవిత ప్రైమరీ ఉపాధ్యాయులు సమక్షంలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఈ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం పట్టణ వాస్తవ్యులు డాక్టర్ షిల్వారి సదన్ సిద్ధార్థ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, కలిసి దేవత విగ్రహాలకు దీపారాధన నిర్వహించి, పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పిల్లల్ని ఉద్దేశించి చక్కటి విషయాలను ప్రస్తావించార. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ సిహెచ్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న క్షణం రానే వచ్చింది

- **జూలురుపాడును ముద్దాడిన గోదావరి జలాలు**
- **కృష్ణమ్మ వైపు పరుగులు తీస్తున్న గౌతమి జలాలకు స్వాగతం**
- **స్వాగతం పలికిన మంత్రి తుమ్మల,ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్,మట్టా రాగమయి**





**జూలురుపాడు, మార్చి 05 (నవభూమి ప్రతినిధి)** ఎన్నో సంవత్సరాలు ఎదురుస్తున్న క్షణం రానే వచ్చింది.గోదావరి నది నీరు ఎత్తిపోతల ద్వారా పాలేరు లో కృష్ణ నది జలాల తో అనుసంధానం గావించి నీటి స్థిరీకరణ తోపాటు మెరక ప్రాంతాలైన జూలురుపాడు,ఇల్లందు మండలాలకు ఉమ్మడి ఖమ్మం,మానుకోట జిల్లాలో లక్షలాది ఎకరాలు సాగులోకి తెచ్చేందుకు ఆనాటి ముఖ్య మంత్రి కే సీ ఆర్ సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు రోళ్ళపాడులో 2016 లో శంకుస్థాపన చేశారు.ఏడు వేల కోట్ల రూపాయల తో ప్రారంభించిన ప్రాజెక్ట్ పది సంవత్సరాలు గడచినా పూర్తి కాలేదు. పూర్తి అయినంత వరుకు ఉపయోగంలోకి తెచ్చేందుకు జూలూరుపాడు వద్ద ప్రధాన కాలువ ద్వారా ఏనుకూరు వద్ద సాగర్ కాలువ లో కలిపి వైరా,లంకా సాగర్, ఎన్ యస్ పి పరిధిలో లక్ష ఎకరాలు పైచిలుకు ఆయకట్టు కు నీటి స్థిరీకరణ కోసం గత సంవత్సరం మార్చిలో శంకుస్థాపన చేసి ప్రత్యేకంగా రాజీవ్ లింక్ కెనాల్ ను ఏర్పాటు చేశారు. ట్రయల్ రన్ కోసం మూడు పంపు హౌస్ ల ద్వారా రెండు రోజుల క్రిందట నీరు విడుదల చేశారు. బుధవారం సాయంత్రానికి గోదావరి జలాలు మండల సరిహద్దు నల్లబండబోడు గ్రామంలో ప్రవేశించాయి. వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ రైతులు పార్టీ నాయకుల తో కలసి ఆనందోత్సాహం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మక కార్య క్రమంలో నేను భాగస్వామిగా ఉన్నందుకు చాలా సంతోషం గా వున్నట్లు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ శంకు స్థాపన చేసిన ఏడాదిలోనే సాగు నీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.వాస్తవానికి బుధవారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా గంగా హారతి ఏర్పాటు చేశారు.నీటి ప్రవాహం చేరుట లో ఆలస్యం కావటంతో మధ్యాహ్నం ఆ తరువాత సాయంత్రానికి వాయిదా పడింది.రాత్రి ఎనిమిది గంటల సమయంలో విచ్చేసిన మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాజీవ్ కెనాల్ పూర్తి చేయుటలో విశేష కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను సన్మానించారు. ఈ కార్య క్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి,ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేశ్ వి పాటిల్, యస్ పి రోహిత్ రాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజ శేఖర్, పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాయల నాగేశ్వర రావు,లేళ్ల వెంకట రెడ్డి,మంగిలాల్,మధు,అల్లాడి నరసింహా రావు తది తరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం



**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 5 :** మండల కేంద్రం ఎర్రుపాలెంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ22 కోట్ల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందనిఅన్నారు. దీంతో మండలంలోఅత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని చిన్నపిల్లల వ్యాధులకు వైద్యులు, ఎముకల సమస్యలు ,మహిళల ఆరోగ్య సమస్యలకు నిపుణులైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మండల ప్రజల దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ఖమ్మం, విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండ, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఎస్ బ్రదర్స్ వస్త్రాలయం ఘనంగా ప్రారంభోత్సవం





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** చీఫ్ గెస్ట్ నిధి :అగర్వాల్ అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 125 ఎదురుగా ఆర్ఎస్ బ్రదర్ షాపింగ్ మాల్ 05: 02 :25 రోజున ఘనంగా ప్రారంభోత్సవం జరిగినది 13వ బ్రాంచ్ గా ప్రారంభోత్సవం చేసాము అని యాజమాన్యం వారు తెలియజేశారు ఇది అగర్వాల్ మాట్లాడుతూ ఇంత చక్కటి వస్త్రాలయం ప్రారంభించిన యాజమాన్యాన్ని ముందుగా అభినందిస్తున్నాను నాణ్యమైన వస్త్రాలను అందించుట ఆర్ఎస్ బ్రదర్ ప్రాముఖ్యత అని కస్టమర్స్ కు సరసమైన తరలకు అందించడమే వీరి యొక్క ముఖ్య ఉద్దేశమని కొనియాడారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వినియోగదారులు పాల్గొని వస్త్రాలను కొనుగోలు చేశారు అని తెలియజేశారు

## వేణుగోపాల్ నగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### కార్పొరేట్ శాంతి శ్రీనివాస్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 5 :** 134 డివిజన్ అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ నగర్ లో పర్యటించారు వారికి కావలసిన మౌలిక వసతులపై చర్చించారు కాలనీలో ముఖ్యంగా మురుగునీరు నిలుచుట పార్క్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుట పారిశుద్ధ వ్యవస్థపై అధికారులకు విన్నవించుట జరిగింది అల్వాల్ డివిజన్ లోనే ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దే బాధ్యత తనపై ఉన్నదని వాసులకు భరోసా కనిపించారు .ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పి సాహు రాధాకృష్ణ ,ప్రభ ,సరిత, రవి , డాక్టర్ మిట్టల్ ,ప్రేమ్ కుమార్, అధికారులు డి ఈ ప్రశాంతి ,ఏ ఈ వరుణ్, జలమండలి అధికారి రమేష్ సతీష్, రామారావు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక రాష్ట్ర సాధనతోనే మండలానికి గోదావరి జలాలు

- నిధులు,నీళ్ళు,నియామకాల అమలు
- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే సాధ్యం
- రాజీవ్ లింక్ కెనాల్ కోసం కృషి చేసిన మంత్రులకు,
- ఎమ్మెల్యే రాందాస్‌కు అభినందనలు తెలిపిన
- తెలంగాణ ఉద్యమ కారులు వేల్పుల నరసింహారావు



**జూలురుపాడు,మార్చి 05 (నవభూమి ప్రతినిధి)-** భౌగోళికంగా మండలం సముద్ర మట్టానికి ఎత్తైన ప్రాంతం.సహజ నీటి వనరులు లేక కరువు కాటకాల తో అల్లాడేది.కేవలం వర్షాధార పంటలైన జొన్న, సజ్జా,కందులు,పెసర సాగు చేసేవారు.కాల క్రమంలో బోరు బావులు తో వాణిజ్య పంటల వరి,మిర్చి,పత్తి పంటలు సాగు చేసేవారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పై వివక్షత వలన రాష్ట్రం అన్ని విధాల అన్యాయానికి గురైనది. వాస్తవానికి నాగార్జున సాగర్ జలాలు మండలం ద్వారా సింగభూపాలెం ప్రాజెక్ట్ కు అనుసంధానం కావల్సివుంది కాలేదు. అనంతరం దుమ్ముగూడెం రాజీవ్ సాగర్ ప్రాజెక్ట్ లో సైతం అన్యాయమే జరిగింది.సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు మండలాన్ని ముద్దాడిన వేళ... నీళ్ళు,నిధులు,నియామకాల కోసం సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ కారులు మండలానికి చెందిన వేల్పుల నరసింహారావు బుధవారం నవభూమి ప్రతినిధి తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలు రావటానికి ముఖ్య కారణం ముమ్మాటికీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటేనన్నారు. తెలంగాణ ప్రాంతంలో నీటి పారుదల ప్రాజెక్ట్ లు నిర్లక్ష్యానికి గురైన విషయం యదార్థం.రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేయాలనే ఉద్దేశ్యం తో చేపట్టిన ప్రాజెక్ట్ లలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు మానుకోట జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగునీరు కల్పనకు ఏర్పాటు చేసిందే సీతరామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.మొదలు పెట్టి సుమారు దశాబ్ద కాలం గడచినా నత్త నడకన సాగిన ప్రాజెక్ట్ లు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లోనే వినియోగంలోకి రావటం సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఉద్యమ కారునిగా జైళు ,కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్న నాకు వ్యక్తి గతంగా నాకు గత ప్రభుత్వం అవకాశాలు కల్పించకున్న నేను బాధపడలేదని అన్నారు.ఇచ్చిన మాట కోసం తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రెండు రాష్ట్రాలలో నష్ట పోయింది.దానిని గమనించిన తెలంగాణ ప్రజలు తిరిగి అధికారాన్ని హస్తగతం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ మూల నినాదం నీళ్ళు, నిధులు, నియామకాల పై దృష్టి సారించి కృష్ణా, గోదావరి నికర జలాల వాటా కోసం డిల్లీ వేదిక కొట్లాడుతున్నరని, నిరుద్యోగుల కు 54 వేల ఉద్యోగాలు భర్తీ చేయటం అభినందనీయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ కారుల కు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం, పించన్,తది తరాలు త్వరలో అమలు చేస్తోందని ఆశిస్తున్నట్లు చెప్పారు. వైరా నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయటం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను అభినందించారు. ఆయన ను బల పరచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటులో జిల్లా మంత్రుల కృషిని అభినందించారు. అదే సందర్భంలో భూములు ధార దత్తం చేసిన మండల రైతాంగానికి డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా సాగు నీరు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కుటుంబ పరంగా వ్యక్తి గతంగా,ఆర్థికంగా నష్ట పోయిన నాకు ఉద్యమ పార్టీ దళితుడిని అయినందున నామినేటెడ్ పదవుల లో తీవ్ర వివక్షత చూపిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజా పాలన ఏర్పాటు కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నన్ను గుర్తించి నామినేటెడ్ పదవుల లో అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను వేడుకున్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తోనే మన సమస్యలు పరిష్కారం అవుతాయనటానికి గోదావరి జలాలు మండల కేంద్రానికి రావటమే నిదర్శనం అన్నారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు

# సిపిఎం పోరాటంతో ఇందిరమ్మ ఇళ్లురాని నిరుపేదలకు న్యాయం

- సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు పెరుమాళ్ళపల్లి మోహన్ రావు



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 5:** సిపిఎం పోరాటంతో మండలంలోని ఆరెంపుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లురాని అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగిందని సిపిఎం పాలే డివిజన్ కమిటీ సభ్యులు పెరుమాళ్ళపల్లి మోహన్ రావు అన్నారు. ఆరెంపుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని, ఇల్లు కూలగొట్టుకొని ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి మంజూరుకి అవకాశం కల్పించాలని సిపిఎం పార్టీ ఆరెంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు లబ్ధిదారులతో ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించిన ఖమ్మం రూరల్ ఎంపీడీవో కుమార్ స్పందించి బుధవారం జలగం నగర్ ఎంపీడీవో కార్యాలయానికి బాధితులను పిలిపించి ఆరెంపుల గ్రామంలో అర్హత పత్రాలు ఇచ్చి ఇండ్లు కూలగొట్టుకున్న వారందరికీ న్యాయం చేస్తామని, మిగతా వారిని కూడా లబ్ధిదారులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో గుర్తించిన 157 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా లబ్ధిదారులకు భరోసాను కల్పించారు. ఈ పోరాటంలో వార్తల పరంగా ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీడీవో కుమారుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కొప్పుల రాజేశ్వరి, చిర్రా రాజ్యం, కొప్పుల ఆనంద్, చిర్ర గోపి పాల్గొన్నారు.

# భూసేకరణ ఉపసంహరించుకునే వరకు మా పోరాటం ఆగదు

- మేడిపల్లి బాధిత రైతులు



**రామగిరి మార్చి 05 నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం మేడిపల్లి భూముల సేకరణ ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని మేడిపల్లి బాధిత రైతులు తేల్చి చెప్పారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ జారీ చేసిన నోటీసులో 60 రోజుల లోపు గ్రామ రైతులు తమ అభ్యంతరాలను తెలుపగలరని పేర్కొన్నారు. కానీ మేడిపల్లి రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమని ఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మేము భూములు ఇవ్వబోమని వెంటనే ఈ చర్యను ఉపసంహరించుకోవాలని పలుమార్లు జిల్లా కలెక్టర్ కి మంథని ఆర్ డి ఓ కి మరియు రామగిరి ఎమ్మార్వో కి పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన వారి నుండి ఇప్పటివరకు ఎలాంటి జవాబు రావడం లేదని. ఇకనైనా అధికారుల నుండి జవాబు రాకపోతే ఈ రెండు రోజుల్లో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపడతామని రైతులు హెచ్చరించారు. మరి ఒకసారి ముందస్తు కార్యాచరణలో భాగంగా రామగిరి తహసీల్దార్ ఆఫీస్ లో మేడిపల్లి రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.